



అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 263 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 3-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




## భారత్-జపాన్ ఏఐ బంధం

**- ఆర్థిక, రక్షణ రంగాల్లో సంయుక్త కృషి - తొలిసారిగా రక్షణ భాగస్వామ్య డీల్**
**- రూ.5.92 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాం: ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ, జులై 2 (వన్‌నేషన్):** భారత్-జపాన్ ద్వైపాక్షిక బంధంలో కొత్త అధ్యాయం మొదలైంది. నేడు ప్రపంచాన్ని శాశిస్తున్న కృత్రిమ మేధ(ఏఐ)పై కలసి కృషి చేయాలని నిర్ణయించాయి. భారత్ సాఫ్ట్‌వేర్, ఏఐ నైపుణ్యాలకు, జపాన్ తయారీ సామర్థ్యాలు తోడై ఫలితాలు సాధించాలన్న అవగాహన కుదిరింది. అంతేకాదు, ఆర్థిక, రక్షణ, ఇంధనం సహా పలు కీలక రంగాల్లో విస్తృత సహకారానికి రెండు దేశాలు అంగీకారానికి వచ్చాయి. భారత్‌లో జపాన్ కంపెనీలు మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నాయి. సెమీకండక్టర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, కీలక ఖనిజాలు, వ్యూహాత్మక తయారీకి సంబంధించి సరఫరా వ్యవస్థల బలోపేతానికి కలసి పనిచేయాలని రెండు దేశాలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించిన సహకార, అవగాహ న ఒప్పందాలు ప్రధాని మోదీ, జపాన్ ప్రధాని సనాయే తకాయిచి సమక్షంలో కుదిరాయి. గురువారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో నిర్వహించిన భారత్-జపాన్ 16వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జపాన్ ప్రధాని తకాయిచితో కలసి ప్రధాని మోదీ మీడియాకు వివరాలు వెల్లడించారు. "నేటి అనిశ్చిత పరిస్థితుల్లో ఆర్థిక, ఇంధన భద్రత ప్రాముఖ్యాన్ని భారత్, జపాన్ పూర్తిగా అర్థం చేసుకున్నాయి. దీన్ని దృష్టిలో


6లో




## సవాలు చేసుడే కాదు.. కట్టుబడాలి

**సవాలు చేసుడే కాదు.. కట్టుబడాలి**
**- తెలంగాణ భవన్‌కు వెళ్తానని అంటే.. వెళ్లాల్సింది - కొత్త సమస్యలు సృష్టించొద్దు - మూసీ తొలిదశ పూర్తి చేశాకే ఎన్నికలకు: మంత్రులతో సీఎం**

**హైదరాబాద్, జులై 2 (వన్‌నేషన్):** 'సవాలు చేస్తే కట్టుబడండి. తెలంగాణ భవన్‌కు వస్తానని సవాలు విసిరి ఎందుకెళ్లలేదు? అక్కడికి వెళ్లకుండా సీఎల్పీలోనే ఎందుకున్నారు?" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక మంత్రిని ప్రశ్నించినట్టు సమాచారం. "మనం బహిరంగ చర్చలేవైనా ప్రెస్ క్లబ్ వేదికగా చేయాలని నిర్ణయం తీసుకున్నాం. కానీ కొందరు మంత్రులు గన్‌పార్క్‌కు వెళ్లారు. అక్కడ రెండు గంటల పాటు ఉన్నా.. ఆ తర్వాత వెళ్లిపోయారు. బీఆర్ఎస్ నేతలు వచ్చేదాకా వేచి ఉండాల్సింది. బహిరంగంగా చర్చించి, వాస్తవాలు చెప్పి... ప్రతిపక్షాన్ని ఆత్మ రక్షణ లోకి నెట్టేసే అవకాశాన్ని వదులుకున్నారు. అసలు ప్రతిపక్ష పార్టీల వద్ద లేవనెత్తేందుకు, చర్చించేందుకు సరైన అంశాలే లేవు. వాళ్లకు మీరే పని కల్పించొద్దు" అని చురకలంటించినట్టు తెలిసింది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ, దానికన్నా ముందు జరిగిన తేనేటి విందు సందర్భంగా ఈ చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. గురుకులాల టెండర్ల వ్యవహారంలో అవినీతి జరగనప్పటికీ.. జరిగినట్లుగా బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టే అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకోలేకపోయారని సీఎం వ్యాఖ్యానించినట్టు ఆ వర్గాలు తెలిపాయి. "రాష్ట్రంలో అధికారంలోకి రాగానే 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. విద్య, వైద్యరంగాల్లో పలు సంస్కరణలు తెచ్చాం. పేద వర్గాలందరూ తినేలా సన్న బియ్యం ఇస్తున్నాం. రికార్డుస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేశాం. రుణమాఫీ చేశాం. గృహజ్యోతి, ఉచిత బస్సు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆర్థికంగా ప్రతికూలతలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం, ప్రజల్లోకి వెళ్లడానికి ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా చేశాం. అసలు ఆడేందుకు మైదానమే లేకుండా కట్టడి చేశాం. ఇటువంటి సమయంలో కొత్త సవాళ్లు విసరడం ద్వారా సమస్యలు సృషించొద్దు" అని సీఎం సూచించినట్టు సమాచారం. అలాగే.. మూసీ పునరుజ్జీవన పథకం తొలి దశ 2027 డిసెంబరుకల్లా పూర్తిచేసి, ఆ తర్వాతే శాసనసభ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. దీనికోసం మంత్రులంతా తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. రానున్న ఎన్నికల నినాదంలో మూసీ తొలిదశ పూర్తి కూడా ప్రచారవ్యూహంగా ఉండాలని గుర్తు చేశారు. కాగా.. క్యాబినెట్ భేటీకి ఒక మహిళా మంత్రి గైర్హాజరయ్యారు. కాలు బెణకడం వల్లే హాజరుకాలేదని ఆమె ప్రకటించినప్పటికీ.. ఇటీవలే ప్రకటించిన యాదాద్రి ఆలయ పాలకమండలి విషయంలో ఆమె నారాజ్‌గా ఉన్నారని సమాచారం.




## స్పీడ్ పోస్టులో గంజాయి

**- ఝార్ఖండ్ కేంద్రంగా ఓ ముఠా దందా - వాట్సాప్, టెలిగ్రామ్‌ల ద్వారా ఆర్డర్లు - మందులంటూ స్పీడ్ పోస్టులో డెలివరీ.. 4 ఏళ్లుగా 21 రాష్ట్రాలకు..**

**హైదరాబాద్, జులై 2 (వన్‌నేషన్):** తపాలా శాఖ స్పీడ్ పోస్టు సేవలను ఉపయోగించుకొని గంజాయిని వినియోగాదారుల ఇంటికే డోర్ డెలివరీ చేస్తున్న ఓ అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టును హైదరాబాద్ పోలీసులు రట్టు చేశారు. వాట్సాప్, టెలిగ్రామ్ యాప్‌ల ద్వారా కోడ్ భాషలో గంజాయి ఆర్డర్లు తీసుకునే ఆ ముఠా... ఔషధాల పేరిట పోస్టాఫీసుల్లో పార్సిళ్లు బుక్ చేస్తూ గంజాయి సరఫరా చేసి నాలుగేళ్లలో రూ.కోట్లు సంపాదించింది. ఝార్ఖండ్ కేంద్రంగా పని చేస్తున్న ఆ ముఠాలోని కీలక సూత్రధారి సత్యం మిశ్రాను హెచ్‌న్యూ పోలీసులు అరెస్టు చేశారు. ఆ వివరాలను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ విలేకరులకు గురువారం వెల్లడించారు.

ఝార్ఖండ్, గిరిడీ జిల్లాలోని తాంబగుడియాకి చెందిన సత్యం మిశ్రా.. తన అన్న శుభం మిశ్రా, బంధువులు రాహుల్ ఝూ అలియాస్ ఛోటే మిశ్రా, సచిన్ మిశ్రా, సంతోష్ పండిత్‌తో ముఠాగా ఏర్పడి ఈ దందాకు తెరలేపాడు. గతంలో లారీడ్రైవర్‌గా పని చేసిన సత్యం మిశ్రా.. 2018లో ముంబైలో ఉన్న సమయంలో గంజాయికి బానిసయ్యాడు. గంజాయి, డ్రగ్స్ అలవాట్లు ఉన్నవారితో పరిచయాలు చేసుకున్నాడు.



## అమరావతిని ఆపలేరు

**- అది ఎవరి తరమూ కాదు - గొడ్డలి పార్టీది రోజుకో మాట: చంద్రబాబు - తిరుపతి జిల్లా ముక్కావారిపల్లె వద్ద వీబీ-జీ రామ్‌జీ స్కీంకు శ్రీకారం - కేంద్ర మంత్రి చౌహాన్, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రారంభించిన చంద్రబాబు**

**తిరుపతి, జులై 2 (వన్‌నేషన్):** రాజధాని అమరావతిని ఆపడం ఎవరి తరమూ కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చిచెప్పారు. రాజధానిలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని.. అయితే గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతూ అభివృద్ధికి అడ్డు తగులుతోందని ధ్వజమెత్తారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా అమరావతికి అనుకూలంగా మాట్లాడిన జగన్.. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులని మాట మార్చారని.. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారని మండిపడ్డారు. 'వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్).. వీబీ-జీరామ్‌జీ' పథకంతో రాష్ట్రంలో గ్రామాల రూపురేఖలు మారుస్తామన్నారు. తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లె వద్ద ఈ పథకాన్ని కేంద్ర వ్యవసాయం-రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. కొత్త ఉపాధి పథకం కింద కేంద్రం నుంచి రూ.7700 కోట్లు, రాష్ట్రం వాటా కింద మరో రూ.4 వేల కోట్లతో పనులు చేపడతామన్నారు. 125 రోజుల పనిదినాలతో గ్రామాల అభివృద్ధికి అవసరమైన ఏ పనులైనా చేపట్టేందుకు అవకాశముందని.. రోడ్లు, డ్రైనేజీలు, కాలువలు.. ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారముందని తెలిపారు. దీనిని రాష్ట్రం సంపూర్ణంగా సద్వినియోగం చేసుకుంటుందన్నారు. 'రియల్ టైమ్ మానిటరింగ్, జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తాం. కేంద్ర పథకాలన్నిటినీ నిర్వీర్యం చేసిన జగన్.. దొంగ లెక్కలు



6లో



వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని




అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

## మూసాపేట్ డివిజన్‌లో ఓటరు సమగ్ర విచారణ కార్యక్రమం



**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 2 (వన్‌నేషన్):** ఏఐసీసీ, టిపిసిసి న్యాయకత్వం తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్,టి పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ ఆదేశాల మేరకు, భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న SIR ఓటరు సమగ్ర విచారణ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బూత్ నెం. 177 BLO ఊర్మిళ, BLA పి. సాయిరాం తో కలిసి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, మూసాపేట్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం. జోజమ్మ, కాంగ్రెస్ నాయకులు టీంకు, జయమ్మ, పుష్పా తదితరులు పాల్గొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఎన్యూమరేషన్ ఫారాన్ని పరిశీలించి, అవసరమైన సవరణలు చేసి సంబంధిత BLO అందజేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## “పద్మశ్రీ” పురస్కారం అందుకున్న నటకిరీటి గద్దె రాజేంద్రప్రసాద్



**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 2 (వన్‌నేషన్):** ఇటీవల భారత రాష్ట్రపతి చేతులమీదుగా “పద్మశ్రీ” పురస్కారం అందుకున్న నటకిరీటి గద్దె రాజేంద్రప్రసాద్‌ని వారి గృహమునందు కలిసి దుశ్శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు వేజండ్ల కిషోర్ బాబు, హేమలత దంపతులు. సకుటుంబసమేత హాస్యభరిత కధానాయకుడిగా ప్రత్యేక వొరవడి సృష్టించడమే కాకుండా కుటుంబకథా చిత్రాలు, మహిళ వేషధారణలో పూర్తి నిడివిగల హాస్య చిత్రం చేసి ప్రేక్షకులను మెప్పించిన ఘనత రాజేంద్రప్రసాద్ కే దక్కుతుంది. వారికి “పద్మశ్రీ” పురస్కారం వరించడం సగటు సినీ అభిమానులుగా సంతోషం వ్యక్తపరచడమైనది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 48 సంవత్సరాలుగా తమ కుటుంబసభ్యుడిగా ఆదరిస్తూ, ప్రేమాభిమానాలతో ప్రోత్సహిస్తూ వస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల ఆశీస్సుల వలనే భారత ప్రభుత్వం గుర్తించి తనకు పద్మశ్రీ పురస్కారం ప్రధానం చేసిందని సంతోషం వ్యక్తపరిచారు. రాజేంద్రప్రసాద్ మరెన్నో ప్రజారంజక చిత్రాలలో నటించడంతో పాటు మరిన్ని పురస్కారాలు, సత్కారాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకోవడమైనది. రాజేంద్రప్రసాద్ కి అభినందనలు తెలిపినవారిలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లభనేని ధర్మారావు, మురళి రాజు, వెంకట్, పుల్లారావు,కృష్ణారెడ్డి, సాంబశివరావు, బాపూజీ, భాస్కరరావు పాల్గొన్నారు.

## “ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వ భావాలను పెంపొందిస్తాయి

### తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 2 (వన్‌నేషన్):** “ దేవాలయాలు సమాజంలో ఐక్యత, భక్తి భావం సాంస్కృతిక విలువలను పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.” బోరబండలో శివాజి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినాపురం లక్ష్మణ్ గౌడ్ ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ నూతన దేవాలయ యంత్ర విగ్రహ సింహ వాహన శిఖర ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై స్థానిక నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.. దర్శనానంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, వేద పండితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ని డా. సత్యం శ్రీరంగం ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గురువారం నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, సత్సంకల్పాలు కలిగిస్తాయని, ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. హైదరాబాద్ లో నెల రోజుల పాటు జరిగే ఆషాఢ బోనాల ఉత్సవాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించి, వారి సేవా భావాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, విఠల్ రెడ్డి, నరసింహా యాదవ్, కనకయ్య, లక్ష్మీనారాయణ, సుంకన్న, మస్తాన్ రెడ్డి, భారతమ్మ, కలికోట శంకర్, రాజేష్ గౌడ్, పల్లపు వేణు, చోట మొయిజ్, అహ్మద్ వాజీద్ పాషా, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాదవ్ హాస్టల్ భవనం ప్రారంభానికి రేవంత్ రెడ్డి చొరవ చూపాలి

### బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 2 (వన్ నేషన్):** కోకాపేటలో యాదవ విద్యార్థుల వసతి కోసం నిర్మించిన భవనాన్ని ప్రారంభించేందుకు తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ చూపాలని తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ శేర్లింగంపల్లి లోని బీసీ కార్యాలయంలో బేరి రామచంద్ర యాదవ్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోకపేట్ లో యాదవ విద్యార్థుల వసతి గృహం కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించి అప్పటి మంత్రి అయిదు కోట్లతో నిర్మాణాన్ని పూర్తి చేశారని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత భవనం ప్రారంభించ డానికి ఏ ఒక్కరు చొరవ చూపడం లేదన్నారు. 2018 లో అప్పటి ప్రభుత్వం బీసీ కులాలతో పాటు మిగతా కుల సంఘాలకు అందరికీ ఉప్పల్ భగాయత్ కోకాపేటలో కుల సంఘాల భవనాల గురించి భూములు కేటాయించడం జరిగిందన్నారు. కమ్మ కులానికి 10 ఎకరాలు వెలమ కులానికి 5 ఎకరాలు మిగతా వెనుకబడిన ముదిరాజులకు ఐదు ఎకరాలు యాదవ కులానికి 5 ఎకరాలు ఈ విధంగా అన్ని కులాలకు భూములు కేటాయించడం జరిగింది. అయితే యాదవ విద్యార్థుల వసతిగృహం విషయంలో ప్రభుత్వం నాన్పుడు ధోరణి వ్యవహరిస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ చూపి, యాదవ సంఘాల నాయకులు సంఘటితమై భవన ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా కుల సంఘాల భవనాలు నిర్మాణం జరిగితే 33 జిల్లాల నుండి విద్యార్థులు ఉండటానికి వసతికి ఇంతగానో ఉపయోగపడుతుంది అన్న విషయాన్ని గుర్తు చేశారు. అందుకని యాదవ్ పెద్దలు రేవంత్ రెడ్డి ని ఆహ్వానించి ప్రస్తుతం ఉన్న భవనాన్ని ప్రారంభోత్సవం చేసుకొని హాస్టల్ గురించి ఇతరత్రా నిర్మాణాల గురించి నిధులు కోరాలని యాదవ్ పెద్దలకు బేరి రామచంద్ర యాదవ్ సూచించడం జరిగింది.

## నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడాలని భారీ నిరసన కార్యక్రమం

### విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, మేధావుల ఐక్య గళం.



**హైదరాబాద్, జులై 2 (వన్ నేషన్):** నాంపల్లి ప్రాంగణంలోని తెలుగు విశ్వవిద్యాలయాన్ని యథాతథం గా కొనసాగించాలని కోరుతూ గురువారం రోజు విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, సాహితీ--సాంస్కృతిక వర్గాలకు చెందిన ప్రముఖులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు తదితరులు పాల్గొని ప్రభుత్వం ఇప్పటికే ఆద్యకళకు రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించిన మళ్లీ తిరుమలరావు,కోదండరాం ఎ ముఖం పెట్టుకోని తెలుగు విశ్వవిద్యాలయంలో కాలు మోపారని ప్రశ్నించారు. తెలుగు విశ్వవిద్యాలయ స్థలాన్ని తగ్గించే ప్రయత్నం చేయడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంస్కృతికి ప్రతీకగా నిలిచిన ఈ విశ్వవిద్యాలయాన్ని బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి ప్రాంగణంలోనే కొనసాగాలని, ఇప్పటికే ఆద్యకళ ఆధీనంలో ఉన్న పాత వస్తువులు, సామగ్రిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన తగిన మ్యూజియంకు తరలించాలని సూచించారు. ఆద్యకళ వారసత్వంపై నిజమైన అభిమానం ఉంటే, ఆ వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉండే ప్రత్యేక మ్యూజియంలో భద్రపరచడం ఉత్తమ మార్గమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో జ్యోతిష్యం, యోగా, బి.డిజైన్, పద్యనాటకం, దూరవిద్యతో పాటు పలు కోర్సుల్లో 2,500 మందికి పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, ప్రస్తుతం ఉన్న తరగతి గదులే సరిపోని పరిస్థితి ఉందని వక్తలు పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో మరిన్ని గదులను ఇతర అవసరాలకు కేటాయించడం వల్ల విద్యార్థుల విద్యా కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆద్యకళ ఆధీనంలో ఉన్న గదులను తిరిగి విశ్వ విద్యాలయానికి అప్పగించి, విద్యార్థుల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరసనలో పాల్గొన్నవారు “తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడాలి” “నాంపల్లి ప్రాంగణాన్ని యథాతథంగా కొనసాగించాలి” “విద్యార్థుల హక్కులను పరిరక్షించాలి” అంటూ నినాదాలు చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఆటంకం కలిగించే నిర్ణయాలను పునఃసమీక్షించి, విద్యార్థుల భవిష్యత్తు, తెలుగు భాషా--సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడిగా బోనాల శంకర్



**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 2 (వన్‌నేషన్):** కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి యువతలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బోనాల శంకర్‌ను తాజాగా కైతలపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించింది. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రతి ఉద్యమంలో ముందుండే నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. బోనాల శంకర్ నియామకం ద్వారా కైతలపూర్ డివిజన్‌లో పార్టీ సంస్థాగతంగా మరింత బలపడుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. స్థానిక సమస్యలపై ప్రజల తరఫున పోరాడుతూ, యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారని నాయకులు పేర్కొంటున్నారు. త్వరలో డివిజన్ స్థాయిలో బూత్ కమిటీలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఉద్యమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం.

# కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జాడి రాంబాబు

**-నూతనంగా నియమితులైన జాడి రాంబాబుకి అభినందనలు తెలిపిన తోటి కాంగ్రెస్ నాయకులు -పార్టీకి ప్రజా సంక్షేమానికి పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయాలనీ శాలువతో సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు. -నాపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ధన్యవాదాలు -కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా జాడి రాంబాబు**



కన్నాయిగూడెం, జులై2(వన్ నేషన్):ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జిగా కొనసాగుతుంది. కన్నాయిగూడెం మండలానికి కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా జాడి రాంబాబుని నియమించారు కాంగ్రెస్ పార్టీ గురువారం ఉత్వర్వులు జారీ చేసి కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించారు. కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నూతనంగా ఎన్నికైన జాడి రాంబాబుని శాలువతో సన్మానించి అభినందనందిచారు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విధేయుడిగా సేవలందిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నాయకుడు. ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారు. బుట్టాయిగూడెం సర్పంచ్‌గా ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రజల ఆశీస్సులతో గెలుపొందారు గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన సేవా దృక్పథం,నిజాయితీ,పార్టీ పట్ల అంకితభావాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాంబాబు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి జిల్లా నాయకత్వానికి,మండల నాయకులకు,కార్యకర్తలకు మరియు తనను ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. "పార్టీ బలోపేతమే నా లక్ష్యం. కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతాను. మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న ఎండీ,అప్సర్ పాషా,మండల అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు,జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు,యూత్ నాయకులు,బీసీ సెల్,ఎస్సి సెల్,ఎస్టీ సెల్,మైనారిటీ సెల్,మండల జిల్లా నాయకులు, గ్రామ కమిటీ నాయకులు,మహిళలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు,సోషల్ మీడియా వారియర్స్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ ముఖద్వారం ప్రారంభోత్సవం

బాలాపూర్, జులై2(వన్ నేషన్): మీర్ పేట్ లోని నందిహిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 9లో దాతలైన రంగారావు దంపతులు, నందిహిల్స్, లక్ష్మీనారాయణ దంపతులు, నందిహిల్స్ సహకారంతో నిర్మించిన ఆలయ ముఖ ద్వారాన్ని గురువారం ఉదయం గం.5:40 నిమిషాలకు ప్రారంభోత్సవ కార్యక్రమం. ఆలయ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ ఆలయ ముఖద్వారానికి ప్రారంభోత్సవం




చేశారు. ఆలయ కమిటీ సభ్యుల వినతిని మన్నించి, కాలనీలోని నాయకులు, అసోసియేషన్స్ ప్రెసిడెంట్స్, కార్యదర్శులు మరియు భక్తులు అధిక





సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమంను జయప్రదం చేయడం జరిగింది. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజయ్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, తన్నీరు రంగారావు దంపతులు, లక్ష్మీనారాయణ దంపతులు, చల్లా సురేందర్ రెడ్డి, రామిడి నర్సిరెడ్డి తదితర భక్తమహాషయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం గావించారు. కార్యక్రమం అనంతరం, భక్తులందరూ శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి, ఆలయ కమిటీ మనసారా కృతజ్ఞతలు తెలియజేసింది.

# ఇంకస్‌పేజ్ హైదరాబాద్‌ను తన దక్షిణ భారతదేశ వృద్ధి కేంద్రంగా ఎంచుకుంది

**1000 కోట్ల రూపాయల ఆదాయ మైలురాయిని లక్ష్యంగా పెట్టుకుంది**

హైదరాబాద్, జులై 2 (వన్‌నేషన్): భారతదేశపు ప్రముఖ వర్క్‌స్పేస్ సొల్యూషన్ ప్రొవైడర్ అయిన ఇంకస్‌పేజ్, భారత్ వాల్యూ ఫండ్ మరియు ఇతర ఆర్థిక సంస్థల నేతృత్వంలో జరిగిన నిధుల సమీకరణ రౌండ్‌లో



రూ. 150 కోట్లు సమీకరించింది. FY29లో పబ్లిక్ లిస్టింగ్ కోసం కంపెనీ సిద్ధమవుతున్నందున, కీలక వాణిజ్య మార్కెట్లలో తన ఉనికిని బలోపేతం చేయడానికి, టెక్నాలజీ పెట్టుబడులను వేగవంతం చేయడానికి మరియు కొనుగోళ్లను చేపట్టడానికి ఈ మూలధనాన్ని ఉపయోగించనుంది. ఇంకస్‌పేజ్, ఐకేవాను కొనుగోలు చేసి, దక్షిణ భారతదేశం అంతటా తన నాయకత్వాన్ని బలోపేతం చేసుకుంది. తద్వారా ఎంటర్‌ప్రైజ్, జీసీసీ మరియు మేనేజ్డ్ వర్క్‌స్పేస్ వృద్ధి వ్యూహాన్ని వేగవంతం చేసింది. ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ ప్రొవైడర్ అయిన ఇంకస్‌పేజ్, దక్షిణ భారతదేశానికి హైదరాబాద్‌ను తన వ్యూహాత్మక కేంద్రంగా ప్రకటించింది. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార మరియు ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థలలో ఒకటైన దక్షిణ భారతదేశానికి కంపెనీ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను ఇది నొక్కి చెబుతోంది. ఈ కొనుగోలు తర్వాత, కంపెనీ ఇప్పుడు దేశవ్యాప్తంగా 80కి పైగా కేంద్రాల నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. తద్వారా భారతదేశంలోని అతిపెద్ద ఎంటర్‌ప్రైజ్-కేంద్రీకృత వర్క్‌స్పేస్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటిగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.ఈ కొనుగోలుతో హైదరాబాద్ మరియు బెంగళూరులలో 18 కేంద్రాలు, 5 లక్షల చదరపు అడుగులకు పైగా వర్క్‌స్పేస్‌తో ఇన్‌కస్‌పేజ్ పోర్ట్‌ఫోలియో మరింత విస్తరించింది. హైదరాబాద్‌లో, ఇన్‌కస్‌పేజ్ ప్రస్తుతం 5 లక్షల చదరపు అడుగులకు పైగా పోర్ట్‌ఫోలియోను నిర్వహిస్తోంది మరియు FY27 చివరి నాటికి మరో 5 లక్షల చదరపు అడుగులను జోడించాలని యోచిస్తోంది. దీనితో నగరంలో దాని మొత్తం విస్తీర్ణం 10 లక్షల



చదరపు అడుగులకు చేరుకుంటుంది.

సహజ విస్తరణ, పెరిగిన ఎంటర్‌ప్రైజ్ ఆక్యుపెన్సీ మరియు వ్యూహాత్మక కొనుగోళ్ల కలయికతో, FY28-29కి ఇన్‌కస్‌పేజ్ నిర్దేశించుకున్న 1000 కోట్ల రూపాయల ఆదాయ లక్ష్యం దిశగా ఇది దోహదపడింది. ఈ ఏకీకరణ ద్వారా ఆదాయ సినర్జీలు, అధునాతన సాంకేతిక సామర్థ్యాలు, కార్యాచరణ సామర్థ్యాలు మరియు అన్ని ప్రదేశాలలో సేవల ప్రామాణీకరణ ద్వారా గణనీయమైన విలువను వెలికితీస్తుందని అంచనా. రాబోయే 24 నుండి 36 నెలల్లోగా ఐపీఓకు వెళ్లేందుకు ఇంకస్‌పేజ్ సిద్ధమవుతున్నందున, ఈ చర్య ఒక వ్యూహాత్మక అడుగు కూడా. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఇంకస్‌పేజ్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అయిన శ్రీ సంజయ్ చౌదరి మాట్లాడుతూ ఇలా అన్నారు: భారతదేశంలో వర్క్‌స్పేస్ పరిశ్రమ భవిష్యత్తుకు దక్షిణ భారతదేశం అత్యంత ముఖ్యమైన వృద్ధి అవకాశాలలో ఒకటిగా నిలుస్తుంది. ఐకేవాను స్వాధీనం చేసుకోవడం అనేది కేవలం మా కార్యకలాపాల విస్తరణ మాత్రమే కాదు, ఈ ప్రాంతమంతటా మరింత బలమైన ఎంటర్‌ప్రైజ్ వర్క్‌ప్లేస్ ప్లాట్‌ఫామ్‌ను నిర్మించే దిశగా ఇది ఒక వ్యూహాత్మక అడుగు.ముఖ్యంగా హైదరాబాద్, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్, జీసీసీలు, టెక్నాలజీ కంపెనీలు, స్టార్టప్‌లు మరియు ఆవిష్కరణల ఆధారిత వ్యాపారాల యొక్క ఒక ప్రత్యేకమైన కలయికను అందిస్తుంది. మేము మా తదుపరి వృద్ధి దశలోకి ప్రవేశిస్తున్నందున, హైదరాబాద్ దక్షిణ భారతదేశానికి మా వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తుంది మరియు మా ప్రాంతీయ విస్తరణ ప్రణాళికను ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుంది."

శ్రీ చౌదరి ఇంకా ఇలా అన్నారు: "భారతదేశం కోసం ఒక సరికొత్త ఒరవడిని సృష్టించే ఎంటర్‌ప్రైజ్ వర్క్‌ప్లేస్ ప్లాట్‌ఫామ్‌ను నిర్మించాలన్నది మా లక్ష్యం. ఆర్గానిక్ వృద్ధి, వ్యూహాత్మక విస్తరణ మరియు ఎంటర్‌ప్రైజ్ కస్టమర్లతో మరింత లోతైన అనుబంధం ద్వారా రాబోయే మూడేళ్లలో రూ. 1,000 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాము."

# క్షవరవృత్తిదారుడు మహేంద్రను హత్య చేసిన ముద్దాయిని అరెస్టు చేయాలి

**ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు**



హైదరాబాద్, జులై 2 (వన్‌నేషన్): క్షవర వృత్తిదారుడైన గుడివాడ మహేష్(52)ని అకారణంగా ఒంగోలు నడిబొడ్డున పట్టపగలు కత్తెరతో పొడిచి హత్య చేసిన వడ్డీ వ్యాపారస్తుడైన రామారావును అదుపులోకి తీసుకొని హత్యా నేరం కింద వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలు స్థానిక బస్టాండ్ వద్ద గల శ్రీనివాస హెయిర్ స్టైల్స్ నందు గుడివాడ మహేంద్ర వర్కర్ గా పని చేస్తున్న క్రమంలో ధనిక వర్గ పెత్తందారుడైన వడ్డీ వ్యాపారస్తుడు అహంకారి రామారావు మద్యం సేవించి కటింగ్ చేయమని అడగడంతో ఇప్పుడు చేయలేను తర్వాత రండి అని చెప్పినందున రామారావు ఆగ్రహానికి గురై సెలూన్ లో ఉన్న కత్తెరని తీసుకొని వర్కర్ మహేంద్రని కుతికపై పొడవడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహేంద్ర మృతి చెందటమైంది ఈ సంఘటన సభ్య సమాజం జీర్ణించుకోలేని పరిస్థితి ఐనది. ఈ సందర్భంగా తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ హత్యకు కారణమైన రామారావుని హత్య నేరం క్రింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చెయ్యాలని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నాయీబ్రాహ్మణ వృత్తి దారులపై యదేచ్ఛిగా దాడులు హత్యలు, హత్యాచారయత్నాలు అధికమవుతున్న దృష్ట్యా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాంటి రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వశీ పటిష్టమైన చర్యలు చేపట్టాలనితాటికొండ నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.

# పరిశ్రమల మనుగడకు పటిష్ట నీటి నిర్వహణే కీలకం

**- టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**



హైదరాబాద్, జులై 2 (వన్‌నేషన్): ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన"నీటి భద్రత – పారిశ్రామిక స్థిరత్వం" ఉన్నత స్థాయి సదస్సు "కు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మలా జగ్గారెడ్డి. పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల కాపాడుకోవడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని 'ది పార్క్' హోటల్‌లో గురువారం జరిగిన "నీటి భద్రత – పారిశ్రామిక స్థిరత్వం" ఉన్నత స్థాయి సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, నీటి భద్రత లేకపోతే శాశ్వత పారిశ్రామిక వృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే ప్రతి పారిశ్రామిక పార్కులోనూ జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానాన్ని, అధునాతన మురుగునీటి శుద్ధి ప్లాంట్లను తప్పనిసరి చేస్తామని వెల్లడించారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత (CSR) నిధులను స్థానిక చెరువుల పునరుద్ధరణకు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వసతుల మెరుగుదలకు కేటాయించాలని ఆమె పిలుపునిచ్చారు. భూగర్భ జలాలు పడిపోతున్న ప్రస్తుత తరుణంలో పరిశ్రమలు ఐఓటీ (IoT), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వంటి స్మార్ట్ సాంకేతికతను ఉపయోగించుకుని నీటి వృధాను, లీకేజీలను అరికట్టాలని సదస్సులో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 100 మందికి పైగా పారిశ్రామిక ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని పారిశ్రామిక నీటి నిర్వహణపై విస్తృతంగా చర్చించారు.

# మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం

**నియోజకవర్గ అగ్రనేతలను కలిసిన నూతన డివిజన్ అధ్యక్షులు**



మేడ్చల్ /జూలై 2 / వన్ నేషన్ : మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసే దిశగా అధిష్టానం కీలక నియా మకాలు చేపట్టింది. ఈ క్రమం లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వివిధ డివిజన్ల అధ్యక్షులు మంగళవారం నియోజకవర్గ అగ్రనేతలను మర్యాదపూర్వకంగా కలిసి, తమ కృతజ్ఞతలను తెలియ జేశారు.నియమితులైన నూతన అధ్యక్షులు తుంగతుర్తి రవి9వ డివిజన్ (మేడిపల్లి)కర్రె రాజేష్ 8వ డివిజన్ (పోచారం)బండి శ్రీరాములు10వ డివిజన్ (పీర్జాదిగూడ)సామల అమర్ 7వ డివిజన్ (ఎదులాబాద్) బొక్క ప్రభాకర్ రెడ్డి 6వ డివి జన్ (ఘట్కేసర్)ఈ సందర్భం గా నూతన అధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు మరియు నియోజ కవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ని, అలాగే మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.పార్టీ బలోపేతమే లక్ష్యం: తుంగతుర్తి రవి. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, "మాపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, హరివర్ధన్ రెడ్డికి, నక్క ప్రభాకర్ గౌడ్కి ప్రత్యేక ధన్యవాదాలు. అధి ష్టానం నిర్దేశించిన బాధ్యతల ను సక్రమంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లో కి తీసుకెళ్తాం. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం



కృషి చేస్తాం" అని పేర్కొన్నారు. సీనియర్ నాయకుల మార్గదర్శకత్వం లో అందరం కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో డీసీసీ ఉపాధ్యక్షులు జలెందర్ రెడ్డి పోచారం మున్సిపల్ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జోగు సోమయ్య, శరత్ గౌడ్, కపిల్, శేఖర్, వినోద్, పఠాన్, మహే శ్వరప్ప తదితర ముఖ్య నేత లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోచారం కాంగ్రెస్ 8వ డివిజన్ అధ్యక్షుడిగా కర్రె రాజేష్ నియామకం



ఘట్కేసర్ /జూలై 02 /వన్ నేషన్ : పోచారం మున్సిపాలిటీ పరిధి లోని 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కర్రె రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షు లు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాలను జారీ చేశారు.ఈ సందర్భంగా కర్రె రాజేష్ మాట్లాడుతూ, "పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా ను. రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు, ప్రజల సమస్యల పై పోరాడేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని పేర్కొన్నా రు. తన నియామకానికి సహ కరించిన పార్టీ అగ్రనేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్ట్




యాదాద్రి భువనగిరి జిల్లా: జూలై 2 (వన్ నేషన్): రామన్నపేట మండలంలో తెలంగాణ ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగినది. తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం ఇవ్వాలని చలో భూదాన్ కార్యక్రమానికి,టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ఎంపీ కల్వకుంట్ల, కవిత ఇచ్చిన పిలుపుమేరకు,రామన్నపేట తెలంగాణ ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు,ఎస్కే చాంద్, మండల అధ్యక్షులు నోముల శంకర్, మండల ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు,ఎండి ఇమామ్ తదితరులను అరెస్టు చేయడం జరిగినది.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ గా యం.ఐ. ఇస్తియాక్ గుల్షానీ



ఎల్బీనగర్, జూలై 2 (వన్ నేషన్): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ గా సరూర్ నగర్ కు చెందిన యం.ఐ. ఇస్తియాక్ గుల్షానీ నియమితులయ్యారు. గురువారం టిపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యం.ఐ. ఇస్తియాక్ గుల్షానీ మాట్లాడుతూ పార్టీలో తాను చేసిన సేవలను గుర్తించి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ గా నియమించిన మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతానని తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన టీయుఎఫ్ ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి లతో పాటు సీనియర్ నాయకులు బోయిని మహేందర్ యాదవ్, బోయిని శంకర్ యాదవ్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

# ఘనంగా 'శివ బాలాజీ ఫార్మసీ' ప్రారంభోత్సవం



హయత్ నగర్,జూన్ 2 వన్ నేషన్ : హయత్ నగర్ పరిధిలోని కెప్టెన్ కుక్ రెస్టారెంట్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'శివ బాలాజీ ఫార్మసీ' మెడికల్ షాప్‌ను నిర్వాహకుడు సిరిగిరి గణేష్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ఫార్మసీలో అన్ని రకాల అలోపతి మందులు, సర్జికల్స్ , కాస్మెటిక్స్ మరియు బేబీ కేర్ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా సామాన్యులకు సైతం నాణ్యమైన వైద్యం అందాలనే ఉద్దేశంతో జెనరిక్ మందులపై 50 శాతం నుండి 90 శాతం వరకు భారీ తగ్గింపు ఇస్తున్నట్లు ప్రకటించారు. నిర్వాహకుడు సిరిగిరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ.."ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అందరికీ అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతోనే 'శివ బాలాజీ ఫార్మసీ'ని ప్రారంభించాము. మా వద్ద బ్రాండెడ్ మందులతో పాటు అన్ని రకాల జెనరిక్ మందులు లభిస్తాయి. ముఖ్యంగా జెనరిక్ మెడిసిన్స్‌పై 50 శాతం నుండి 90 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నాము. దీనితో పాటు మా ఫార్మసీకి వచ్చే వారికి షుగర్ మరియు బీపీ పరీక్షలను ఉచితంగా చేయనున్నాము. కాస్మెటిక్స్, బేబీ కేర్ ప్రొడక్ట్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. హయత్ నగర్ పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత పరీక్షలను మరియు మందుల తగ్గింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. అత్యవసర సమాచారం లేదా మందుల కొరకు 9666753789 నంబర్‌లో సంప్రదించవచ్చు." అని ఆయన తెలిపారు.

# మీడియాకు అనుమతి నిరాకరణ కంచన్‌బాగ్ పోలీసుల తీరుపై విమర్శలు రోడ్డు పైన బైఠాయించిన మీడియా ప్రతినిధులు



హైదరాబాద్, జులై 2 (వన్‌నేషన్): తెలంగాణ భవన్ వద్ద టీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు మాజీ మంత్రులు వి.శ్రీనివాస్ గౌడ్ తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ సబితా ఇంద్రారెడ్డి, ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌ను, పలువురు మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన నేపథ్యంలో అక్కడికి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులకు పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీస్ స్టేషన్ ప్రధాన గేటుకు తాళం వేసి, మీడియా సిబ్బందిని లోపలికి అనుమతించకుండా అడ్డుకోవడంతో కొంతమంది మీడియా ప్రతినిధులను బలవంతంగా నెట్టి వేయడంతో వారు పోలీస్ స్టేషన్ బయట వచ్చి రోడ్డు పైన బైఠాయించి తమ నిరసనను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వర్తించేందుకు వచ్చిన మీడియాను అడ్డుకోవడం సరైంది కాదని పలువురు మీడియా ప్రతినిధుల పట్ల పోలీసుల తీరు పై వ్యతిరేక నినాదాలలో సీఎం తేరీ తానేశాయి నై చెల్లికి నై చెల్లి మీడియా పై జులూమ్ బంద్ కరో బంద్ కరో అంటూ నినాదాలు చేశారు.

# బోడుప్పల్‌లో భూ పోరాటం ఉద్రిక్తం

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్**



బోడుప్పల్ /జూలై 2 / వన్ నేషన్ : మేడ్చల్ జిల్లా, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బొల్లిగూడెంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన 'భూ పోరాట' సభ ఉద్రిక్తతకు దారితీసింది. ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించా లనుకున్న ఈ సభకు పోలీసు లు అనుమతి నిరాకరించడం తో పాటు, ముందస్తుగా పలు వురు నాయకులను అదుపు లోకి తీసుకున్నారు.

### పోలీసుల ఆంక్షలు – తోపులాట

సభ నిర్వహణకు అనుమతి లేదని పేర్కొంటూ, నిర్వాహకు లు ఏర్పాటు చేసిన టెంట్లను పోలీసులు తొలగించారు. దీనిని వ్యతిరేకిస్తూ తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్య కర్తలు నిరసనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులకు, ఆందో ళనకారులకు మధ్య వాగ్వా దం, తోపులాట చోటుచేసుకు న్నాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు పోలీసు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

### కవిత అరెస్ట్

ఈ భూ పోరాటంలో పాల్గొనేం దుకు బొల్లిగూడెం వచ్చిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షు రాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పోలీసులు అదుపు లోకి తీసుకుని బొల్లారం పోలీ స్ స్టేషన్‌కు తరలించారు. ఆమె అరెస్ట్‌ను నిరసిస్తూ కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తూ నినాదాలు చేశారు. ఇదే సమయంలో, ఘట్‌కేసర్ సహా పలు పోలీస్ స్టేషన్లకు తరలిం చిన పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.

### స్థానికుల ఆందోళన

బొల్లిగూడెం ప్రాంతంలోని దళి తుల భూములను ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ విధానంలో స్వాధీనం చేసుకుని, ఎకరాని కి 600 గజాల చొప్పున ప్లాట్లు కేటాయించే ప్రక్రియను చేపట్టింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రక్షణ సేన చేపట్టిన భూ పోరాటాన్ని కొందరు స్థాని కులు వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేయడం గమనార్హం.

ప్రస్తుతం బొల్లిగూడెం ప్రాంతంలో భారీ పోలీసు బందోబస్తు కొనసాగుతోంది. ఎలాంటి అవాంఛనీయ ఘట నలు జరగకుండా అధికారు లు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# భారత్-జపాన్ ఏఐ బంధం

(1వ పేజీ తరువాయి)

పెట్టుకుని ఆర్థిక భద్రతకు సంబంధించి సంయుక్త కార్యాచరణను సిద్ధం చేశాం"అని ప్రధాని ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలో భారత్-జపాన్ మధ్య కుదిరిన 100కు పైగా ఒప్పందాలతో 10 బిలియన్ డాలర్ల (రూ.95వేల కోట్లు) జపాన్ పెట్టుబడులు భారత్‌కు రానున్నట్లు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో 10 ట్రిలియన్ జపాన్ యెన్‌ల పెట్టుబడులను (రూ.5.92 లక్షల కోట్లు సుమారు) ఆకర్షించడమే తమ లక్ష్యంగా పేర్కొన్నారు. ఇదే కాలంలో భారత్‌లో కార్యకలాపాలు అందించే జపాన్ కంపెనీలను రెట్టింపు చేస్తామన్నారు. సాంస్కృతిక విలువల నుంచి ఆధునిక సాంకేతికతల వరకు భారత్ జపాన్ మధ్య ఎన్నో సారూప్యతలు ఉన్నట్టు చెప్పారు. కాగా, భారత్-జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 75 ఏళ్ల అవుతున్న సందర్భంగా.. సంయుక్త కార్యక్రమాలు నిర్వహించాలని రెండు దేశాలు నిర్ణయించాయి.

### నా చిట్టి చెల్లెమ్మ..

'జపాన్ ప్రధాని సనాయె తకాయిచి నా అందమైన చిట్టి చెల్లెమ్మ' అంటూ ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ మాట విన్న వెంటనే తకాయిచి సహా సదస్సుకు హాజరైన వారందరి ముఖాలు చిరునవ్వులతో నిండిపోయాయి.

# అమరావతిని ఆపలేరు

(1వ పేజీ తరువాయి)



చూపి నిధులు మళ్లించేశారు. ఇక అలా జరగదు. ఇంటింటికీ తాగునీటి కొళాయినిచ్చే జలజీవన్ మిషన్ పథకాన్ని కూడా నిర్వీర్యం చేస్తే మేం రూ.28 వేల కోట్లతో మళ్లీ ప్రారంభించాం' అని గుర్తుచేశారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

### ఆ ఘనత పవన్‌దే..

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తాం. 2024 ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించిన ఘనత పవన్ కల్యాణ్‌కే దక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో 48 రకాల పనులు 4500 చేపట్టి పూర్తి చేయించాం. 7 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటి తొట్టెలు, 1.007 లక్షల పంటకుంటలు నిర్మించాం. గిరిజన ప్రాంతాల్లో 1376 కిలోమీటర్ల రోడ్లు వేసి వారి జీవితాల్లో పవన్ ఆనందం నింపారు. 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టాం. ఉపాధి హామీ పనుల నిమిత్తం 55.44 కోట్ల పనిదినాలు సృష్టించి.. రూ.15,695 కోట్లు ఖర్చు చేశాం. ఈ ఏడాది మరో 10 వేల కిమీ గ్రావెల్ రోడ్లు, 1500 కిమీ బీటీ రోడ్లు, 500 కిమీ మ్యాజిక్ డ్రెయిన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నాం. పొలాలకు రోడ్లు వేసే బాధ్యతా ప్రభుత్వం తీసుకుంటోంది. రాయలసీమను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతాం. హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. దానికోసం ఈ ఏడాది రూ.40 వేల కోట్ల కేంద్ర నిధులు, రూ.60 వేల కోట్ల ప్రైవేటు నిధులు.. మొత్తం లక్ష కోట్లు పెట్టుబడిగా పెడతాం. ఈ హబ్‌కు త్వరలో మదనపల్లెలో శంకుస్థాపన చేస్తాం. సీమ తలరాతను మార్చేది ఎన్డీయే ప్రభుత్వమే. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు వస్తున్నాయి. ఆలోపే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. కేంద్ర సహకారంతో విశాఖలో స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టుకున్నాం. విశాఖ రైల్వే జోన్ కూడా సాధించుకున్నాం. ఉత్తరాంధ్రకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. పుట్టపర్తిలో ఐదో తరం ఫైటర్ జెట్ తయారవుతోంది. సత్యవేడులో హీరో మోటర్ సైకిళ్ల తయారీ యూనిట్ నడుస్తోంది.

# మేడిపల్లిలో కాంగ్రెస్ శకానికి శ్రీకారం

**అధ్యక్షుడిగా తుంగ తుర్తి రవి పగ్గాలు - పార్టీ బలోపేతమే ధ్యేయమన్న అధ్యక్షుడు!**



మేడిపల్లి /జూలై 2 /వన్ నేషన్ : మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో కాంగ్రె స్ పార్టీని మరింత శక్తివంతం గా తీర్చిదిద్దే దిశగా టీపీసీసీ కీలక అడుగులు వేసింది. పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు వీలుగా డివిజన్ స్థాయిలో నూతన సారథుల ను నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుం ది. ఈ మేరకు టీపీసీసీ అధ్య క్షుడు మహేష్ కుమార్ గౌడ్ నూతన నియామక పత్రాలను జారీ చేశారు. ఈ కీలక నియామకా ల్లో భాగంగా, మేడిపల్లి 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడిగా తుంగతుర్తి రవి నియ మితులయ్యారు. రవికి ఉన్న సామాజిక దృక్పథం, పార్టీ పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని గుర్తించిన నాయక త్వం ఈ బాధ్యతలను ఆయ న భుజస్కంధాలపై ఉంచింది. ప్రజాసేవే నా ప్రాధాన్యత..తన నియామ కంపై తుంగతు ర్తి రవి హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్య తను అప్ప గించిన పార్టీ అగ్ర నాయకత్వా నికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడు తూ "అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. మేడిపల్లి డివిజన్ అభివృద్ధి లో, ప్రజల సమస్యల పరిష్కా రంలో కాంగ్రెస్ పార్టీని ఒక భరోసాగా నిలుపుతాను. ప్రతి కార్యకర్త ను కలుపుకొని, పార్టీ ని మరిం త బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని ఉద్ఘాటించారు.?రవి నియామ కం పట్ల స్థానిక కాంగ్రె స్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపిస్తోంది. ఆయన బాధ్యత లు చేపట్ట డం ద్వారామేడిపల్లి లో పార్టీ కార్యకలాపాలు మరింత జోరందుకుంటాయని స్థానిక నాయకులుఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అమరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్

**- తెలంగాణలో ఆధిపత్యం చెలాయించింది కల్వకుంట్ల కుటుంబం కాదా.? - కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్**



హైదరాబాద్, జులై 2 (వన్‌నేషన్): అమరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ తెలంగాణలో ఆధిపత్యం చెలాయించింది కల్వకుంట్ల కుటుంబం కాదా.?అని కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ ప్రశ్నించారు.నేడు BRS పేరు మీద కేటీఆర్, హరీష్ రావు.. TRS పేరుతో కవిత రాజకీయ డ్రామాలాడుతున్నారని ఆమె విమర్శించారు నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి.. రాజకీయ ఉద్యోగాలు కేవలం ఒక్క ఫ్యామిలీకే దక్కడం వాస్తవం కాదా.?అని అన్నారు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి.. తమ ఆస్తులు పెంచుకున్న చరిత్ర వాళ్లది దుయ్యబట్టారు. వాళ్ల దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే.. రేవంత్ రెడ్డి సర్కార్ పై నిత్యం అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లింది ఈ కల్వకుంట్ల కుటుంబం మన్నారు. ఇకనైనా BRS పేరు మీద కేటీఆర్, హరీష్ రావు.. TRS పేరుతో కవితలు ఆడుతున్న రాజకీయ డ్రామాలను ఆపాలని ఇందిరా శోభన్ హితవు పలికారు.

# పీర్జాదిగూడలో కాంగ్రెస్10వ డివిజన్ అధ్యక్షుడిగా బండి శ్రీరాములు గౌడ్



మేడిపల్లి / జులై 02 / వన్ నేషన్ : పీర్జాదిగూడ 10వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బండి శ్రీరాములు గౌడ్ నియమితుల య్యారు. ఈ బాధ్యతను ఒక గొప్ప అవకాశంగా భావిస్తు న్నానని ఆయన పేర్కొన్నారు. "ప్రజల్లో ఉంటూ, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రతి గడపకు చేరవేస్తాను. పార్టీ అగ్రనేతలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ డివిజన్ అభివృద్ధికి నిరంత రం కృషి చేస్తాను" అని శ్రీరా ములు గౌడ్ తన నియామకం పై స్పందించారు. కాంగ్రెస్ పార్టీ నేతలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఏవి.బి పురం రోడ్ నంబర్-11 లో డ్రైనేజీ మరియు వాటర్ లైన్ వేయాలని వినతి పత్రం ఇచ్చిన జనసేన నాయకులు, కాలనీ వాసులు



కూకట్పల్లి (ప్రతినిధి, జూలై 2 (వన్ నేషన్): గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కాంటెస్ట్ డ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్‌లి సూచనలు మేరకు భారత్ నగర్ లోని వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ మేనేజర్ సయ్యద్ అబుదుల్ జాకే ను కలిసిన ఏ.వి.బి పురం ప్రెసిడెంట్ సీమాద్రి, జనసేన నాయకులు, కాలనీ వాసులు తమ కాలనీ లో సుమారు వంద మంది నివసిస్తున్న రోడ్ నంబర్-1 లో డ్రేనేజ్ వాటర్ సౌకర్యం లేదని అచ్చట నివసిస్తున్న కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు అని వెంటనే వాటర్ మరియు డ్రైనేజీ సమస్యని పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు. వెంటనే స్పందించిన వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ ఏవిబి పురం రోడ్ నంబర్- 11 కి వచ్చి అక్కడ ఇబ్బంది పడుతున్న కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వారి తక్షణ స్పందనకు ప్రేమ కుమార్, కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేములు మహేష్, టి. ప్రసాద్,దుర్యోధన,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.